W W W.EPAPER.MAHADAILY.COM

# మహా పత్రిక

ఖమ్మం

భద్రాద్రి కొత్తగూడెం

29-8-2025





## కాంగ్రెస్ పాలనంటే సెటిల్‌మెంట్లు, రియల్ ఎస్టేట్, కమీషన్లు

### ఎంపీ వద్దిరాజు రవిచంద్ర

ఎన్నికల్లో అలవి కానీ హామీలు ఇచ్చి గద్దెనెక్కిన కాంగ్రెస్ పార్టీ, ఎన్నికలయ్యాక హామీలను తుంగలో తొక్కి రైతులు, కార్మికులు, ఉద్యోగులు అన్ని వర్గాల ప్రజలను మోసం చేస్తుందని రాజ్యసభ సభ్యుడు వద్దిరాజు రవిచంద్ర, బీఆర్ఎస్ పార్టీ ఖమ్మం జిల్లా అధ్యక్షుడు తాతా మధుసూదనరావు అన్నారు.గురువారం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పార్టీ కార్యాలయంలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షుడు రేగా కాంతారావు అధ్యక్షతన ఏర్పాటు చేసిన మాజీ జడ్పీటీసీ, ఎంపీపీ, మండల అధ్యక్షులు, ముఖ్య నాయకుల సమావేశంలో వారు పాల్గొని మాట్లాడారు.

## తెగిన రాళ్ల బంధం.... నిలిచిన రాకపోకలు




మండలంలోని చెరువుమాదారం-వల్లభి గ్రామాల మధ్య ఉన్న రాళ్లబంధం వాగు వరదకు కొట్టకపోయింది. దీంతో పలు గ్రామాలకు రాకపోకలు నిలిచిపోయాయి. మండలంలోని చెరువుమాధారం నుంచి ముదిగొండ మండలంలోని వల్లభి గ్రామాల మధ్య ఉన్న రాళ్లబంధం వాగు చెరువు ఉధృతి కారణంగా గత రెండు రోజుల నుంచి కురుస్తున్న వర్షం వలన భారీ వరద వచ్చింది. దీంతో రాళ్లబంధం వాగు చప్టా పూర్తిగా కొట్టుకపోయింది. దీంతో చెరువుమాధారం, వల్లభి, మంగా పురంతండా, రాయగూడెం గ్రామాలకు రాకపోకలు నిలిచిపోయాయి.




# రికార్డు వర్షం!

## కొత్తగూడెం వరద ముంపు!

- సత్తుపల్లి లో 18 సెంటీమీటర్ల వర్షపాతం
- భద్రాచలం వద్ద గోదావరి ఉధృతి
- సింగరేణి గనుల్లో నిలిచిన ఉత్పత్తి
- అనేక గ్రామాలకు రాకపోకల బంద్
- జిల్లావ్యాప్తంగా ప్రజలకు తీవ్ర ఇబ్బందులు

### సింగరేణి గనుల్లో వరదనీరు

కొత్తగూడెం జిల్లా కోయగూడెం గనుల్లో దాదాపు 15 వేల టన్నుల బొగ్గు ఉత్పత్తి నిలిచిపోయింది. అదనంగా 45 వేల క్యూబిక్ మీటర్ల మట్టి వెలికితీత పనులు ఆగిపోయాయి. భారీ వర్షంతో గనుల్లోకి దాదాపు ఆరు కోట్ల గ్యాలన్ల నీరు చేరింది. ఈ వరద నీటిని తొలగించేందుకు ఆరు భారీ మోటార్ల సాయంతో పంపింగ్ చేస్తున్నారు. మరోవైపు ఖమ్మం జిల్లా సత్తుపల్లి సింగరేణి గనుల్లో పరిస్థితి మరింత దారుణంగా మారింది. జేవిఆర్ కిష్టారం ప్రాంతాల్లో రెండు ఓపెన్ కాస్ట్ గనుల్లో కలిపి యాభై వేల టన్నుల బొగ్గు ఉత్పత్తి ఆగిపోగా, 2.6 లక్షల క్యూబిక్ మీటర్ల మట్టి తొలగింపు పనులు నిలిచిపోయాయి.

“

ఉమ్మడి ఖమ్మం-కొత్తగూడెం జిల్లాలు ప్రస్తుతం ప్రకృతి విపత్తుతో అల్లకల్లోలమవుతున్నాయి. ఆకాశం ఎడతెరిపి లేకుండా కురిపించిన వాన కారణంగా చెరువులు, వాగులు పొంగిపొర్లి రోడ్లు మునిగిపో యాయి. వర్ష జలాలతో ప్రాజెక్టులు నిండిపోవ డంతో గేట్లు ఎత్తివేయక తప్పని పరిస్థితి ఏర్పడింది. గోదావరి ఉధృతి భద్రాచలంలో పెరుగుతుండడంతో ప్రజల్లో భయం పెరిగింది. ఇదే సమయంలో సింగరేణి బొగ్గు గనుల్లో పనులు స్తంభించడంతో కార్మికుల జీవనాధారం తాత్కాలికంగా ఆగి పోయింది. పంటలు నీటమునిగి పోవడంతో రైతులు తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అధికార యంత్రాంగం సహాయక చర్యల్లో నిమగ్నమవు తున్నా, జిల్లావాసులు వర్ష బీభత్సం దెబ్బకు దిక్కుతోచని స్థితిలో ఉన్నారు.

### గోదావరి ఉధృతి

భద్రాచలంలో గోదావరి నీటిమట్టం వేగంగా పెరుగుతోంది. మధ్యాహ్నం రెండు గంటల సమయానికి నది 38.3 అడుగుల వద్ద ప్రవహించింది. ప్రస్తుతం దిగువకు 7,32,176 క్యూసెక్కుల నీరు విడుదల చేస్తున్నారు. గోదావరి ఉపనదులు ఇంద్రా వతి, ప్రాణహిత కూడా ఉప్పొంగి ప్రవహి స్తుండటంతో గోదావరి గంటగంటకు పెరుగుతు 35.90 అడుగులకు పెరిగింది. ఎగువనున్న రామగుండంలో గోదావరి మొదటి ప్రమాద హెచ్చరిక 73.32 అడుగులకు చేరి ప్రవహిస్తుంది. అలాగే సమ్మక్క సాగర్ బేరేజ్ కు 5,20,630 క్యూసెక్కుల వరద నీరు వచ్చి చేరడంతో బేరేజ్ 59 గేట్లు ఎత్తి 5,20,383 క్యూసెక్కుల నీటిని దిగువకు విడుదల చేస్తున్నారు.




## తుమ్మల వాగు వరద ఉధృతిని పరిశీలించిన వైరా ఎమ్మెల్యే

ఎడతెరిపి లేని వర్షాల కారణంగా ఉధృతంగా పొంగి పొరలుతున్న తుమ్మల వాగు వరద ఉధృతిని వైరా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్ స్థానిక అధికారులతో కలసి గురు వారం పరిశీలించారు. వర్షాల కారణంగా మండల వ్యాప్తంగా నెలకొన్న పరిస్థితుల గురించి స్థానిక అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మండల వ్యాప్తంగా ఐదు ఆరు ప్రాంతాలలో లో లెవెల్ వంతెనల వలన భారీ వర్షాల కారణంగా వరద రహదారుల పై నుండి ఉధృతంగా ప్రవహించడం వలన ప్రజా రవాణాకు తీవ్ర అంతరాయం ఏర్పడి, ప్రజలు నాన్న అవస్థలు పడుతున్నారని తెలిపారు.

02
FOLLOW: @ANNTELUGU
29-8-2025
WWW.EPAPER.MAHAADAILY.COM
భద్రాద్రి కొత్తగూడెం
మహా పత్రిక
ANN తెలుగు

# ఖమ్మం జిల్లాలో వరదపై కలెక్టర్‌తో ఎంపీ రవిచంద్ర సమీక్ష



**ఖమ్మం, మహా:** బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆదేశాల మేరకు.. ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలతో ఖమ్మం జిల్లాలో సంభవించే వరద స్థితిగతుల పై రాజ్యసభ ఎంపీ వద్దిరాజు రవిచంద్ర సమీక్షించారు. ఖమ్మం జిల్లా పర్యటనలో ఉన్న ఆయన.. ఈ మేరకు ఖమ్మం కలెక్టర్ అనుదీప్ తో ఫోన్లో మాట్లాడి భారీ వర్షాలు, వరదల గురించి అడిగి తెలుసుకున్నారు. ప్రస్తుతానికి జిల్లాలో ఇబ్బంది లేదని, గురువారం కూడా భారీ వర్షం కురిస్తే వరదపోటు ఉండే ప్రమాదం ఉందని కలెక్టర్ తెలిపారు. ఒక వేళ అలాంటి పరిస్థితే వస్తే ఎదుర్కోవడానికి జిల్లా యంత్రాంగం సిద్ధంగా ఉందని ఎంపీ వద్దిరాజు కు కలెక్టర్ అనుదీప్ నివేదించారు. ఒకవేళ వరద తలెత్తై పరిస్థితి వస్తే ఎదుర్కొనేందుకు బిఆర్ఎస్ నుంచి కూడా అవసరమైన సహకారం అందిస్తామని ఎంపీ రవిచంద్ర ఈ సందర్భంగా కలెక్టర్ కు తెలియజేశారు.

# ఖమ్మంలో వర్షపు నీరు తొలగింపు చర్యలు



**ఖమ్మం, మహా:** గత రెండు రోజులుగా ఖమ్మం నగరంలో ఎడతెరిపి లేకుండా కురిసిన వర్షాల కారణంగా పలు డివిజన్లలో నీరు నిలిచిపోయింది. ఈ పరిస్థితిని పరిష్కరించేందుకు మున్సిపల్ అధికారులు వెంటనే చర్యలు చేపట్టారు. విద్యానగర్, మాంచికంటి నగర్, గంగమ్మ గుడి, కేటీఆర్ టవర్స్ సమీపం, బీసీ స్టడీ సర్కిల్, వైఎస్సార్ కాలనీ, పాండురంగపురం, జయనగర్, గంగమ్మ ఆలయం, లకారం ట్యాంక్ బండ్, మధురానగర్, సత్యనారాయణపురం, చైతన్యనగర్, సిద్ధార్థనగర్, నేతాజీనగర్, వరదయ్య నగర్, మసీదు లైన్, క్రైమ్ పోలీస్ స్టేషన్, శ్రీనివాసనగర్, ప్రకాశ్ నగర్, కొత్తూరు, పాత బస్టాండ్ రోడ్, కావేరి రెస్టారెంట్, ఫ్లైఓవర్ క్రింద, రాపర్తి బంక్, శుభవేళ ఫంక్షన్ హాల్, మేకలనారాయణ బోర్డు, అయోధ్యా నగర్ వంటి ప్రదేశాల్లో వర్షపు నీరు నిలిచినట్లు అధికారులు గుర్తించారు. ఈ సమస్యను నివారించేందుకు జెసిబి ల సహాయంతో కాలువల శుభ్రపరిచే పనులు, కార్మికుల ద్వారా కాలువలు శుభ్రపరిచించడం, అవసరమైన చోట్ల కచ్చా కాలువలు తవ్వించడం, నిల్వ ఉన్న నీటిని పంపుల ద్వారా తొలగించడం వంటి చర్యలు యుద్ధప్రాతిపదికన చేపట్టినట్లు మున్సిపల్ అధికారులు తెలిపారు.

# గిరిజన గ్రామాల అభివృద్ధికి పటిష్ట కార్యాచరణ



**ఖమ్మం,మహా:** గిరిజన గ్రామాల అభివృద్ధికి పటిష్ట కార్యాచరణ సిద్ధం చేయాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు. కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో పీఎం ధర్తీ ఆబా జన్ జాతీయ గ్రామ్ ఉత్కర్ష అభియాన్ కార్యక్రమంలో భాగంగా ఎంపిక చేసిన 63 మంది మాస్టర్ లకు గురువారం నిర్వహిస్తున్న మూడు రోజుల శిక్షణ ప్రారంభ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి పాల్గొన్నారు. సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ గిరిజనుల వికాసానికి, సామాజిక ఆర్థిక అభివృద్ధి కోసం పీఎం ధర్తీ ఆబా జన్ జాతీయ గ్రామ్ ఉత్కర్ష అభియాన్ కార్యక్రమం రూపొందించిందని అన్నారు. రాబోయే 5 సంవత్సరాల పాటు ఈ కార్యక్రమం క్రింద 79 వేల 156 కోట్ల రూపాయలు ఖర్చు చేయనుండగా, ఇందులో కేంద్ర ప్రభుత్వం (70%), రాష్ట్ర ప్రభుత్వం (30%) భరిస్తాయన్నారు. ఖమ్మం జిల్లాలో 9 మండలాల పరిధిలో 35 గ్రామాలలో ఈ కార్యక్రమాన్ని అమలు చేయడం జరుగుతుందని అన్నారు. గ్రామాల లోని గిరిజన జనాభాకు అందుబాటులో ఉన్న వనరులు పరిశీలించి ఇంకా ఏమేమి వసతులు కావాలో ప్రతిపాదనలు తయారు చేయాలని కలెక్టర్ ఆదేశించారు. గ్రామాలలో గిరిజన ప్రజలతో ఇంటరాక్ట్ అవుతూ, వారికి అవసరమైన వసతులు, సౌకర్యాల కల్పన గురించి ప్రతిపాదనలు అందించాలని అన్నారు. ఈ సమావేశంలో జిల్లా గిరిజన సంక్షేమ శాఖ ఉప సంచాలకులు ఎన్. విజయలక్ష్మీ, జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారిణి డాక్టర్ కళావతి బాయి, జిల్లా సంక్షేమ అధికారి కె. రాంగోపాల్ రెడ్డి, మిషన్ భగీరథ ఇఇ పుష్పాలత, వివిధ శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ఖమ్మంలో నీరు నిల్వ సమస్యలపై కమిషనర్ చర్యలు





**ఖమ్మం, మహా:** గత రెండు రోజులుగా కురుస్తున్న వర్షాల కారణంగా ఖమ్మం నగరంలోని కొన్ని ప్రాంతాల్లో నీరు నిల్వ కావడంతో మున్సిపల్ కమిషనర్ అభిషేక్ అగస్త్య స్వయంగా పర్యటించారు. నీరు నిల్వ సమస్యలు తక్షణం పరిష్కరించేలా సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. రాపర్తి నగర్ పెట్రోల్ బంక్ వద్ద నిల్వ నీటిని పరిశీలించిన కమిషనర్, డ్రైనేజ్ స్లాబ్‌ను తొలగించి ప్రవాహం సులభం అయ్యేలా చర్యలు చేపట్టాలని సూచించారు. అలాగే రాపర్తి నగర్ ఫ్లైఓవర్ వద్ద కల్వర్టులో నీరు నిల్వ సమస్యపై రైల్వే అధికారులతో చర్చించి పరిష్కారం తీసుకోవాలని ఆదేశించారు. అల్లిపురం రోడ్డులో ఫ్లైఓవర్ నిర్మాణ ప్రదేశంలో వాహనదారులకు ఇబ్బందులు లేకుండా తాత్కాలిక బారికేడ్లు ఏర్పాటు చేసి, ట్రాఫిక్ పోలీసులతో సమన్వయం చేయాలని సూచించారు. అవసరమైతే అదనపు మాన్‌పవర్, జెసిబి లు వినియోగించి శుభ్రపరచాలని ఇంజనీరింగ్, శానిటేషన్ అధికారులకు సూచనలు ఇచ్చారు. ప్రజలకు ఇబ్బందులు కలగకుండా ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉండాలని, వర్షాకాలంలో సమస్యలు వెంటనే పరిష్కరించేలా చర్యలు కొనసాగించాలని కమిషనర్ స్పష్టం చేశారు. ఈ పర్యటనలో ఇంజనీరింగ్ అధికారులు, అసిస్టెంట్ మున్సిపల్ కమిషనర్ కూడా పాల్గొన్నారు.

# వరద ఉధృతి ప్రాంతాలను పరిశీలించిన ఎస్సై వెంకన్న

**బోనకల్ మహా:** బోనకల్ పోలీస్ స్టేషన్ పరిధిలో భారీ వర్షాల కారణంగా వాగులు చెరువులు ఉధృతంగా ప్రవహిస్తున్నాయి.గురువారం లిఎస్సై పొదిలి వెంకన్న తమ సిబ్బందితో కలిసి వెళ్లి వాగులు ప్రవహిస్తున్న కల్వర్టు ప్రాంతాలను పరిశీలించారు.ముందుగా కలకోట రాళ్లవాగుపై వరద నీరు పొంగి ప్రవహిస్తున్న కల్వర్టును పరిశిలించారు,అటుగా ప్రయాణం చేసే కలకోట రాయన్నపేట ప్రయాణికుల రాకపోకలు బంద్ చేసిన్నట్లు తెలిపారు,అనంతరం చిన్నబిరవల్లి గ్రామం,పెద్దబిరవల్లి గ్రామ ఈశాన్య రోడ్డు వద్ద పొంగి ప్రవహిస్తున్న వరద ఉధృతిని పరిశీలించారు,వరదలు తగ్గుముఖం పట్టేవరకు స్థానిక గ్రామాల ప్రజల రాకపోకలు జరగకుండా పంచాయతీ ట్రాక్టర్లు అడ్డుగా ఏర్పాటు చేశారు,కావున ఆయా గ్రామాల ప్రజలు వరదలు తగ్గు ముఖం పట్టే వరకు మండల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఎస్సై వెంకన్న తెలిపారు.




## నీట మునిగినా చిన్న బీరువల్లి పొలాలు



**బోనకల్ మహా:** వర్షాల వల్ల నష్టపోయిన చిన్నబీరవల్లి రైతులకు ప్రభుత్వం నష్టపరిహారం అందించాలి. 15 ఎకరాల పంట నష్టం జరిగిన చంద్రా శ్రీనివాసరావు తోటి గ్రామ రైతులకు మనోధైర్యాన్ని కల్పించారు. ఈ సందర్భంగా మండల సీనియర్ కాంగ్రెస్ నాయకుడు చంద్రా శ్రీనివాసరావు మాట్లాడుతూ బోనకల్ మండల పరిధిలోని చిన్న బీరవల్లి గ్రామంలోని ఉన్నటువంటి వాగు భారీ వర్షాల కారణంగా వాగు ఉప్పొంగి గ్రామంలో ఉన్నటువంటి పంటలపై వరద ప్రభావం పడి భారీ పంట నష్టం జరిగింది. నష్టపోయిన రైతులకు ప్రభుత్వం నష్టపరిహారం ఇవ్వాలని కోరారు. ఈ భారీ వర్షాల నేపథ్యంలో గ్రామస్తులు ఎవరు బయటకు వెళ్లొద్దని, మత్స్యకారులు వేటకు వెళ్లొద్దని, విద్యుత్ స్తంభాలకు దూరంగా ఉండాలని, చిన్నపిల్లలలు,వృద్ధులు అత్యంత పరిస్థితిలో తప్ప ఎవరు కూడా బయటకు రావద్దని గ్రామస్తులను కోరారు.

మహా పత్రిక

# వరదలొస్తే అంతే సంగతా?





**కొణిజర్ల, మహా:** వాతావరణ మార్పుల వల్లో , వర్షాకాల ప్రభావం వల్లో భారీ వర్షాలు , వరదలు సంభవిస్తే ప్రజల సంగతి అంతేనని , అధోగతేనని, వారిని గురించి పట్టించుకునే నాధులే లేరని భారత కమ్యూనిస్టు పార్టీ కొణిజర్ల మండల కార్యదర్శి గడల భాస్కర్ రావు విచారం వ్యక్తం చేశారు. 79 సంవత్సరాల స్వతంత్ర భారతంలో కూడ గ్రామాల నుండి పట్టణాలకు , నగరాలకు వెళ్లే రహదారులపై బ్రిడ్జిలు నిర్మించపోవటంతో వరదల వల్ల ప్రజలు అనేక ఇబ్బందులకు గురవుతున్నారని అన్నారు. ముఖ్యంగా అనారోగ్యంతో ఉండి వైద్య సౌకర్యాలు కావలసినటువంటి అనారోగ్యుల ప్రాణాలు గాలిలో దీపం చందంలా మారాయని ఆవేదన వ్యక్తం చేశారు. వైద్య సౌకర్యాలు పొందాల్సిన వారు వరదల వల్ల కాజ్ వే లపై నీరు పొంగి పొర్లటం వల్ల పట్టణాలకు, నగరాలకు పోలేకపోతున్నారని బాధను వ్యక్తం చేశారు. ఇప్పటికీ ప్రజలకు ఇటువంటి కనీస సౌకర్యాలు లేకపోవడం శోచనీయమని విమర్శించారు. ప్రభుత్వాలు వరదలు వచ్చినప్పుడల్లా, ప్రతిసారి వాగులపై కాజ్ వే లు నిర్మిస్తు వాటిని బాగు చేస్తున్నారని, డబ్బులు వృధా చేస్తున్నారని, అలా కాకుండ ముఖ్యమైన చోట్ల బ్రిడ్జిలు నిర్మిస్తే డబ్బు ఆదావుతుందని , వైద్య సౌకర్యాలు పొందాల్సిన అనారోగ్యుల ప్రాణాలు కూడ కాపాడబడతాయని అన్నారు. కొణిజర్ల మండలంలో తీగల బంజరు వద్దగల పగిడేరు వాగు పొంగటం వల్ల ప్రజల బాధలు వర్ణనాతీతమణి తెలిపారు. వందలాది మంది ప్రజలు వాహనాలపై పలు గ్రామాలకు ఈ వాగు పై నుండే వెళ్తున్నారని , కొత్తగూడెం వెళ్లే వాహనాలు కూడ దూరం తగ్గుతుందని , సమయం కలిసి వస్తుందని, ఇంధనం ఆదావుతుందని ఇటువైపునుండే ప్రయాణిస్తున్నారని, సత్వరమే స్థానిక వైరా శాసనసభ్యులు జోక్యం చేసుకొని బ్రిడ్జిని నిర్మించాలని కోరారు. అంజనాపురం జన్నారం మధ్యగల నిమ్మ వాగు, తనికెళ్ళ- తుమ్మల పల్లి , రామ నరసయ్య నగర్ - మల్లుపల్లి గ్రామాల మధ్య గల వాగులపై వంతెనలు నిర్మించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. వచ్చే వర్షాకాలంలో గా వంతెనలు నిర్మించాలని , ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యకు సత్వరమే పరిష్కారం చూపాలని లేనిచో భవిష్యత్తులో భారత కమ్యూనిస్టు పార్టీ ఆధ్వర్యంలో మిగతా పార్టీలను కూడా కలుపుకొని అఖిలపక్షం ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలు చేపడతామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు.



## ఉదృతంగా ప్రవహిస్తున్న తుమ్మల వాగు

**జూలూరుపాడు, ఆగస్టు 28, (మహా):** బుధవారం రాత్రి కురిసిన భారీ వర్షానికి మండలంలోని వాగులు వంకలు ఉధృతంగా పొంగి ప్రవహిస్తున్నాయి. జూలూరుపాడు, జడల చింత గ్రామాల మధ్య గల తుమ్మలవాగుకు పైన ఉన్న చెరువుల వరద పెరగడంతో గురువారం ఉదయం రోడ్డుపై నుండి ఉధృతంగా ప్రవహించింది. దీంతో పాపకొల్లు ప్రాంతంలో ఉన్న సుమారు పది గ్రామాల ప్రజలకు మండల కేంద్రానికి రావడానికి తీవ్ర అంతరాయం ఏర్పడింది. అప్రమత్తమైన మండల అధికార యంత్రాంగం తుమ్మల వాగు ప్రవాహ ప్రాంతాన్ని పరిశీలించి ప్రజలు నీటి ప్రవాహాన్ని దాటకుండా రోడ్డును ఇరువైపులా కొన్ని గంటలపాటు మూసి వేశారు. అదే విధంగా నర్సాపురం, బేతాలపాడు మధ్యగల తుమ్మల వాగు నీటి ప్రవాహాన్ని పరిశీలించారు. ముందస్తు చర్యల్లో భాగంగా గ్రామ పంచాయతీల సిబ్బందిని ప్రమాద ప్రాంతాలను పర్యవేక్షిస్తుండాలని ఆదేశించారు. కార్యక్రమంలో తహసిల్దార్ టీ శ్రీనివాస్, ఎంపీడీవో తాళ్లూరి రవి, సీఐ శ్రీలక్ష్మి, ఎస్సై బి రవి, ఆర్ఐ ఆదినారాయణ, హెడ్ కానిస్టేబుల్ దయానంద్ తదితరులు పాల్గొన్నారు.





## అప్రమత్తంగా ఉండాలి

**బోనకల్ మహా:** ఈ రోజు నుండి నాలుగు రోజుల వరకు భారీ వర్షాలు కురుస్తాయని వాతావరణం శాఖ తెలపడం జరిగిందనీ. కావున బోనకల్ మండల ప్రజలు ఆయా గ్రామాల్లో వర్షాల కారణంగా ఎవరు బయటకు వెళ్ళరాదని తెలిపారు,వ్యవసాయ పనులకు గాని,చేపలు పట్టుటకు గానీ,పశువులు, గొర్రెలను తీసుకొని గాని ఎవరూ వెళ్లరాదని,పాత ఇండ్లలో,కూలిపోయే ఇండ్లలో వారిని ఖాళీ చేసి సురక్షిత ప్రాంతాలకు వెళ్లాలని, వాగులు పరివాహక ప్రాంతాలైన గ్రామాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అన్ని గ్రామల ప్రజలు అందరూ జాగ్రత్తగా ఉండాలని మీడియా ద్వారా తెలుపుతున్నట్లు ఆమె పేర్కొన్నారు.

## వర్షాల నేపథ్యంలో ప్రజలు అప్రమత్తత అవసరం



**కారేపల్లి, మహా:** జిల్లాలో భారీ వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని కారేపల్లి ఎస్సై బైరు గోపి సూచించారు.జిల్లాలో రెండు రోజులు గా కురుస్తున్న వర్షాలకు వాగులు ఉధృతంగా ప్రవహిస్తుండటంతో నీట మునిగిన రోడ్లను దాటే ప్రయత్నం చేయవద్దని అన్నారు. ఎవరు కూడా చేపాల వేటాకు వెళ్లవద్దని, పశువుల కాపర్లు చెరువులు, వాగులు దాటవద్దని, యువకులు సెల్ఫీల కోసం నీటి ప్రవాహం వద్దకు వెళ్లవద్దని సూచించారు. ఇవాళ కూడా ఇదే పరిస్థితులు వుండే అవకాశం ఉందని వాతావరణం శాఖ హెచ్చరికల నేపథ్యంలో వాగు లు దాటే ప్రయత్నం చేయవద్దని, పిల్లలు ఇంట్లో నుంచి బయటకు వెళ్లకుండా తల్లిదండ్రులు జాగ్రత్తలు పాటించాలన్నారు. అత్యవసర సమయాల్లో డయల్ 100కు, కారేపల్లి పోలీస్ స్టేషన్ ఎస్ హెచ్ ఓ సెల్ నెంబర్8712659141 కు కాల్ చేయగలరు.ఇప్పటికే చెరువులు, వాగుల వద్ద పోలీస్ పెట్రోలింగ్ పెంచి ప్రమాద హెచ్చరికలను తెలియజేస్తున్నాం అన్నారు.

## సంత నిర్వహణ హక్కులకోసం వేలంపాట



**కారేపల్లి, మహా:** కారేపల్లి శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయ (సంతగుడి) ప్రాంగణంలో ప్రతి ఆదివారం నిర్వహించే పశువుల సంతలో క్రయ,విక్రయాలకు సంబంధించి కొనుగోలుదారులు, అమ్మకం దారుల నుండి రుసుము వసూలు చేసుకునే లైసెన్స్ హక్కులకు సంబంధించిన బహిరంగ వేలంపాటను సరైన ధర పలకలేదని భావించి ఇటీవల అధికారులు వాయిదా వేశారు.వాయిదా పడిన అనంతరం తిరిగి సెప్టెంబర్ 5వ తారీకున తిరిగి వేలంపాటను నిర్వహించనున్నట్లు ఆలయ ఈఓ నల్లమోతు శేషయ్య గురువారం ఓ ప్రకటనలో తెలిపారు.బహిరంగ వేలంపాటకు సంబంధించిన సదరు సీల్డ్ టెండర్ షెడ్యూలు కోసం,3వ తేదీ సాయంత్రం 5గంటల వరకు 500 రూపాయలు చెల్లించి పొందాలని ఆయన తెలిపారు.బహిరంగ వేలం పాటలో పాల్గొనేవారు ప్రధమ ధరావత్ గా 50,000 రూపాయలు డిడి రూపంలో చెల్లించి వేలంపాటలో పాల్గొనాలని సూచించారు.లైసెన్స్ కాల పరిమితి కేవలం ఒక సంవత్సరకాలం పాటు మాత్రమే ఉంటుందని తెలిపారు.

## గణేష్ మండపాల వద్ద విద్యుత్ ప్రమాదాలు జరగకుండా అప్రమత్తంగా ఉండండి



**మధిర మహా:** గత రెండు రోజుల నుండి నిరంతరం కురుస్తున్న భారీ వర్షాలకు గణేష్ మండపాలలో ఏర్పాటుచేసిన విద్యుదీకరణ పనులను నిర్వాహకులు మరియు ఎలక్ట్రీషియన్స్ ఎప్పటికప్పుడు పరిశీలించుకుని విద్యుత్ ప్రమాదాలు జరగకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాల్సిందిగా మధిర సబ్ డివిజన్ ఏడీఈ అనురాధ తెలియజేస్తున్నారు. మండపాల వద్దకు వచ్చే భక్తులకు అసౌకర్యంగా మరియు ప్రమాద భరితంగా విద్యుత్ సర్వీస్ వైర్లు క్రిందకు వేలాడేటట్లుగా లేకుండా చేయడం, అదేవిధంగా వర్షం కారణంగా మండపాల ముందు నిల్వ ఉండే నీటిలో విద్యుత్ సరఫరా వైర్లు లేకుండా జాగ్రత్త వహించడం మరియు స్విచ్ బోర్డులను మండపాల్లో పిల్లలకు పెద్దలకు అందకుండా ఉండే రీతిలో ఏర్పాటు చేసి తగు జాగ్రత్తలు తీసుకోవాల్సిందిగా కోరుచున్నారు. మండపాలలో మరియు ప్రాంగణంలో విద్యుత్ సరఫరా అయ్యే సమయంలో ఏమాత్రం అప్రమత్త వహించిన విద్యుత్ ప్రమాదాలు జరిగే అవకాశం ఉంటుంది కావున నిర్వాహకులు మరియు ఎలక్ట్రీషియన్స్ తగు జాగ్రత్తలు వహించవలసిందిగా కోరుతున్నాము.

# గురుకులాల దోపిడీ గుట్టు రట్టు

## ఆడిటింగ్ పేరుతో నిలువు దోపిడీ..

- చేతులు కలిపిన జోనల్ అధికారులు..ఏజెన్సీ ముఠా
- గుడ్లు, పాలు, చికెన్ దొంగ బిల్లులకు ముద్ర!
- అర్హతలేని అడిటర్లతో ఏపి ఏజెన్సీ బోగస్ ఆటలు
- విద్యా ధర్మం పక్కకు-డబ్బు ధర్మం ముందుకు!
- వసూళ్లపై విద్యార్థి సంఘాల ఆగ్రహం







**ఖమ్మం, మహా:** తెలంగాణ రాష్ట్రంలో గురుకులాలు అంటే ఒక గౌరవం, ఒక ప్రతిష్ట. వెనుకబడిన వర్గాల పిల్లలకు ఉన్నత విద్యా అవకాశాలు కల్పించే ఈ విద్యాసంస్థలు లక్షలాది కుటుంబాలకు వెలుగులు నింపాయి. కానీ ఇప్పుడు ఆ వెలుగులు అవినీతి ముఠాల చీకటిలో మునిగిపోతున్నాయి. భద్రాద్రి జోన్-4 పరిధిలో జరుగుతున్న వార్షిక ఆడిటింగ్ వ్యవహారం ఒక్కో గురుకులం నుంచి పదివేల రూపాయల వసూళ్ల మాఫియాగా మారింది. విద్యార్థుల కోసం కేటాయించిన ప్రతి రూపాయి అవినీతి అధికారుల జేబుల్లోకి చేరుతుండటం పట్ల విద్యార్థి సంఘాలు మండిపడుతున్నాయి. ఖమ్మం కేంద్రంగా ఉన్న భద్రాద్రి జోన్4 కార్యాలయం ఇప్పుడు అవినీతి తుఫాన్‌లో చిక్కుకుపోయింది. రాష్ట్రవ్యాప్తంగా టిజిడబ్ల్యుఆర్ఎస్ సొసైటీ పరిధిలోని వందలాది గురుకులాల వార్షిక ఆడిటింగ్ ఇక్కడే జరుగుతుంది. కానీ ఆడిట్ అంటే లెక్కలు సక్రమంగా ఉన్నాయా అని చూసే ప్రక్రియ. ఇప్పుడు ఆడిట్ అంటే డబ్బు వసూలు చేసే ప్రక్రియగా మారిపోయింది. ఒక్కో గురుకులం నుంచి పదివేల రూపాయలు లేకుండా ఫైళ్లకు ముద్ర వేయడం లేదన్న ఆరోపణలు బలంగా వినిపిస్తున్నాయి. విద్యార్థులకు అందాల్సిన పాలు, గుడ్లు, ఫ్రూట్స్, చికెన్-మటన్ సరఫరాల్లో బోగస్ బిల్లులు కొత్త కబురేమీ కావు. కానీ ఈసారి ఆ బిల్లులకు ఆడిటర్ల ముద్ర కూడా జత కావడం గంభీరంగా మారింది. ఒక్కో విద్యార్థికి రోజుకు 175 మిల్లీ లీటర్ల పాలు ఇస్తున్నట్లు లెక్కల్లో చూపిస్తారు. కానీ వాస్తవానికి సగం కూడా అందకపోవడం కడుపు నింపుకోవాల్సిన విద్యార్థుల ఆగ్రహానికి కారణమవుతోంది. మెనూలో తప్పనిసరిగా ఉండాల్సిన ఫ్రూట్స్, స్నాక్స్ తరచుగా మాయం కావడం, సరఫరా అయినట్లు కాగితాల్లో ముద్రపడటం దోపిడీ స్థాయిని స్పష్టంగా చూపిస్తోంది. ఈ వ్యవహారానికి మరింత షాకింగ్ ట్విస్ట్ ఏంటంటేఆడిటింగ్ నిర్వహిస్తున్న ఏజెన్సీ. ఆంధ్రప్రదేశ్ చిత్తూరు జిల్లాకు చెందిన కొమరేంద్ర చౌదరి ఏజెన్సీకి ఈ బాధ్యత అప్పగించడం తెలంగాణ విద్యా వ్యవస్థను ఎగతాళి చేసినట్టే. అంతేకాదు, సర్టిఫైడ్ చార్టర్డ్ అకౌంటెంట్లతో కాకుండా, ఇంకా సిఏ ఫైనల్ ఇయర్ చదువుతున్న విద్యార్థులను అడిటర్లుగా రంగంలోకి దించడం ఆడిటింగ్ నాణ్యతను ప్రశ్నార్థకంగా మార్చేసింది. "ప్రతిష్టాత్మక విద్యాసంస్థల లెక్కలు అనుభవంలేని చేతుల్లో ఎలా సక్రమంగా జరగగలవు?" అన్న ప్రశ్నలకు ఎవరూ సమాధానం చెప్పలేకపోతున్నారు. విద్యార్థి సంఘాలు ఈ దోపిడీపై ఆగ్రహంతో మండిపడుతున్నాయి. "గురుకులాల్లో పిల్లల కడుపులో పడాల్సిన పాలు, గుడ్లు మాయం అవుతున్నాయి. ఆ లెక్కలకు ఆడిటర్లు ముద్ర వేస్తున్నారు. నోట్లు పెడితేనే ఫైలు ముందుకు వెళు ంది. లేకపోతే ఫైలు మూలన పడేస్తారు. ఇది విద్యా వ్యవస్థను అవమానపరచడమే" అని విద్యార్థి నేతలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఈ వ్యవహారంపై జోనల్ కార్యాలయాన్ని సంప్రదించినప్పుడు, "మేము ఉన్నతాధికారుల సూచనల ప్రకారమే పని చేస్తున్నాం" అన్న సమాధానమే లభించింది. ఈ మాట విద్యార్థి సంఘాల ఆగ్రహాన్ని రెట్టింపు చేసింది. "ఉన్నతాధికారుల సూచన" వెనుక ఎవరు ఉన్నారు? ప్రభుత్వంలో ఎవరి ఆశీర్వాదం ఈ దోపిడీ ముఠాకు లభిస్తోంది? అన్న అనుమానాలు ముసురుకుంటున్నాయి. ఇక తల్లిదండ్రులు కూడా ఆందోళనలో మునిగిపోయారు. "మా పిల్లల భవిష్యత్తు కోసం గురుకులాల్లో చేర్పించాం. కానీ ఇప్పుడు వారు సరైన ఆహారం కూడా పొందడంలేదు. ఈ పరిస్థితుల్లో చదువులో ఎలా రాణిస్తారు?" అని వారు ప్రశ్నిస్తున్నారు. విద్యావేత్తలు ఈ అవినీతిని తీవ్రంగా ఖండిస్తున్నారు. "గురుకులాలు విద్యా ఆలయాలు. కానీ ఇప్పుడు అవినీతి గూళ్లుగా మారిపోయాయి. విద్యార్థుల భవిష్యత్తు పణంగా పెట్టి డబ్బు బుద్ధులు పెంచుకోవడం ప్రభుత్వానికి సిగ్గు తెచ్చే విషయం" అని వారు మండిపడుతున్నారు. ప్రభుత్వం తక్షణమే జోక్యం చేసుకోవాలని, మరోసారి సమగ్ర ఆడిటింగ్ చేయాలని, దోషులను కఠినంగా శిక్షించాలని విద్యార్థి సంఘాలు, తల్లిదండ్రులు, విద్యావేత్తలు ఒకే స్వరంతో డిమాండ్ చేస్తున్నారు. "ఈ అవినీతి కుంభకోణంపై చర్యలు తీసుకోకపోతే రాష్ట్రవ్యాప్తంగా ఆందోళనలు తప్పవు" అని హెచ్చరిస్తున్నారు.

## వర్షాల నేపథ్యంలో అప్రమత్తంగా ఉండాలి









**చింతకాని, మహా:** భారీ వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ వెల్లడించిన నేపథ్యంలో అధికారులు అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు. లోతట్టు ప్రాంతాల ప్రజలందరూ జాగ్రత్తలు పాటించాలని కలెక్టర్ సూచించారు. జిల్లాలో కురుస్తున్న వర్షాల నేపథ్యంలో చింతకాని మండలం రామకృష్ణాపురం చెరువు అలుగు పారి, ఉధృతితో ప్రవహిస్తున్న ఖమ్మం బోనకల్ ప్రధాన రహదారి లోని ధంసలాపురం వద్ద గురువారం వరద ప్రవాహాన్ని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి క్షేత్రస్థాయిలో పరిశీలించారు. వాహనాల రాకపోకలు, ప్రజలు బ్రిడ్జ దాటకుండా అధికారులు అప్రమత్తంగా ఉండాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మట్లాడుతూ అధికంగా వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున జిల్లాలోని అధికారులు పూర్తి సంసిద్ధతతో స్థానికంగా ఉంటూ పని చేయాలని అన్నారు. అధికారులు సమన్వయంతో వర్షం, వరదను అంచనా వేస్తూ అవసరమైన చర్యలు చేపట్టాలని అన్నారు. భారీ వర్షాల నేపథ్యంలో జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో కంట్రోల్ రూమ్ ను ఏర్పాటు చేశామని, ఎక్కడైనా ఇబ్బందులు ఉన్నట్లయితే కంట్రోల్ రూమ్ నెంబర్లు 1077, వాట్సాప్ సెల్ నెంబర్ 9063211298 లను వర్షం, వరద ప్రభావిత ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి సూచించారు.

## బీఆర్ఎస్ నుంచి కాంగ్రెస్ లో చేరిక



**నేలకొండపల్లి, ఆగస్టు 28 మహా:** మండలం లోని రాయగూడెం లో బీఆర్ఎస్ పార్టీ నుంచి కాంగ్రెస్ లో భారీగా చేరారు. గురువారం మంత్రి శ్రీనివాసరెడ్డి క్యాంపు కార్యాలయం ఇంచార్జీ తుంబూరు దయాకర్ రెడ్డి సమక్షంలో నంబూరి రామారావు ఆధ్వర్యంలో 60 కుటుంబాలు కాంగ్రెస్ లో చేరారు. వీరికి కండువా కప్పి సాదారంగా అహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు..మంత్రి శ్రీనివాసరెడ్డి చేస్తున్న సంక్షేమ పథకాల పట్ల ఆకర్షితులై పార్టీలో భారీగా చేరుతున్నట్లు పేర్కొన్నారు. రానున్న కాలంలో మరిన్ని చేరికలు ఉంటాయని అన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటి చైర్మన్ వెన్నపూసల సీతారాములు, మాజీ చైర్మన్ శాఖమూరి రమేష్, కొర్లకుంట్ల నాగేశ్వరరావు, నంబూరి రామారావు, కోసూరి సత్యనారాయణ, బైరు లక్ష్మినారాయణ, బోయిన కృష్ణయ్య, -నంబూరి నరేందర్, లక్క తిరపయ్య. బ్రహ్మం, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఓటర్ల జాబితా ప్రదర్శన

**నేలకొండపల్లి, ఆగస్టు 28 మహా:** గ్రామ పంచాయతీ కార్యాలయాల వద్ద గురువారం ఓటర్ల జాబితా లను ప్రదర్శించారు. మండలం లోని 32 గ్రామ పంచాయతీ కార్యాలయాలలో పంచాయతీ కార్యదర్శులు ఫోటో కలిగిన ఓటర్ల జాబితాలను ప్రదర్శించారు. కాగా ఓటర్ల జాబితా పై అభ్యంతరాలు ఉంటే శుక్రవారం తెలియజేయవచ్చునని అధికారులు పేర్కొన్నారు. మండలం లోని పంచాయతీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ఓటర్ల జాబితా లను మండల పరిషత్ అభివృద్ధి అధికారి యం.యర్రయ్య, మండల పంచాయతీ అధికారి సి.హెచ్.శివ పర్యవేక్షించారు.

# నిద్రిస్తున్న తల్లి, బిడ్డలకు పాముకాటు

## చిన్నారి మృతి,తల్లికి ప్రాణాపాయం.. మృతుని కుటుంబానికి పలువురి పరామర్శ







**సత్తుపల్లి, మహా:** సత్తుపల్లి మండలం చిన్న పాకాలగూడెం గ్రామానికి చెందిన గౌర గోపి, మౌనిక దంపతుల చిన్న కుమార్తె లోహిత (5) కట్ల పాము కాటు కారణంగా చనిపోయింది. కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం గోపి,మౌనిక దంపతులు తమ పిల్లలతో కలిసి ఇంట్లో కింద పడుకొని నిద్రిస్తుండగా ఇంట్లోకి ప్రవేశించిన కట్ల పాము తల్లి మౌనిక,ఆమె పక్కన నిద్రిస్తున్న లోహితను కాటు వేసింది. పరిస్థితిని గమనించిన చిన్నారి తండ్రి గోపి పామును చంపి 108 సహాయంతో తల్లి, కూతురుని సత్తుపల్లి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించాడు. ఈ ఘటనలో చిన్నారి మృతి చెందగా తల్లి మౌనిక పరిస్థితి విషమించింది. మెరుగైన చికిత్స నిమిత్తం మౌనిక ను ఖమ్మం ఆస్పత్రికి తరలించారు. పాకలగూడెం ఎం.పీ.పీ.ఎస్ పాఠశాలలో ఒకటవ తరగతి చదువుతున్న గౌర లోహిత (5సం") చదువులో చురుకైన అమ్మాయి చిన్నారి మరణ వార్తతో గ్రామంలో విషాద ఛాయలు అలుముకున్నాయి. ముక్కుపచ్చలేరని చిన్నారిని మృత్యువు పాము రూపంలో కబళించడం తమను కలచివేసిందని స్కూల్ సిబ్బంది, గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సంఘటన తెలుసుకున్న సత్తుపల్లి మాజీ మున్సిపల్ చైర్మన్ కూసంపూడి మహేష్ వారి కుటుంబానికి సందర్శించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పి చిన్నారి మృతదేహానికి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా హరికృష్ణారెడ్డి, అద్దంకి అనిల్, చాంద్ పాషా, దుగ్గిరాల రవి, షేక్ ఖాసీం తదితరులు హాజరై సంతాపం వ్యక్తం చేశారు.

# తెగిన రాళ్ల బంధం.... నిలిచిన రాకపోకలు





**నేలకొండపల్లి, ఆగస్టు 28 మహా:** మండలం లోని చెరువుమాదారం-వల్లభి గ్రామాల మధ్య ఉన్న రాళ్లబంధం వాగు వరద కు కొట్టకపోయింది. దీంతో పలు గ్రామాలకు రాకపోకలు నిలిచిపోయాయి. మండలం లోని చెరువుమాధారం నుంచి ముదిగొండ మండలం లోని వల్లభి గ్రామాల మధ్య ఉన్న రాళ్లబంధం వాగు చెరువు ఉధృతి కారణంగా గత రెండు రోజుల నుంచి కురుస్తున్న వర్షం వలన భారీ వరద వచ్చింది. దీంతో రాళ్లబంధం వాగు చప్టా పూర్తిగా కొట్టుకపోయింది. దీంతో చెరువుమాధారం, వల్లభి, మంగాపురంతండా, రాయగూడెం గ్రామాల కు రాకపోకలు నిలిచిపోయాయి. వీరంతా చుట్టూ తిరిగి వెళ్లాల్సి వస్తుంది. ఇది ఇలా ఉండగా చెరువుమాధారం చెరువు అలుగుపోస్తుంది. చెరువు మత్తిడి ని తిలకించేందుకు వివిధ ప్రాంతాల నుంచి పర్యాటకుల వస్తున్నారు. .ప్రమాదకరంగా వరద ఉధృతి వస్తున్నందున్న ప్రమాదాలు జరిగే అవకాశాలు ఉన్నాయి. కానీ సంబంధిత అధికారులు మాత్రం ఎలాంటి చర్యలు తీసుకోలేదు. కనీసం హెచ్చరిక బోర్డులు కూడ ఏర్పాటు చేయలేదు. రాళ్లబంధం వాగు దాటకుండా తగిన చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది. అదే విధంగా మండలం లోని పలు చెరువులు అలుగులు పోస్తున్నాయి. పంట పొలాలు నీట మునిగాయి.

## మధిరలో వైరా ఏరుకు రెండో ప్రమాద హెచ్చరిక

**మధిర మహా:** మధిర శివాలయం వద్ద ఉన్న వైరా ఏరులో వరద ప్రవాహం గంటగంటకు పెరుగుతోంది. ప్రస్తుతం వరద నీరు రెండో ప్రమాద హెచ్చరిక స్థాయికి చేరడంతో అధికారులు అప్రమత్తమయ్యారు. వరద ఎక్కువగా ఉన్నందున మధిర మున్సిపాలిటీ పరిధిలోని లోతట్టు ప్రాంతాల ప్రజలు, అలాగే ఏరు పరివాహక ప్రాంత గ్రామస్థులు జాగ్రత్తగా ఉండాలని అధికారులు సూచించారు. ప్రమాదం తగ్గే వరకు అనవసర ప్రయాణాలు మానుకోవాలని, ఏరులో చేపల వేట కూడా చేయవద్దని హెచ్చరించారు.



## సత్తుపల్లి లోతట్టు ప్రాంతాలు జలమయం

**సత్తుపల్లి, ఆగస్టు 28: మహా:** రెండు రోజులుగా కురుస్తున్న వర్షానికి మండల పరిధిలోని పలు గ్రామాలు జలమయం అయ్యాయి. వరద ఉధృతికి జాతీయ రహదారులు సైతం కొట్టుకుపోయి వాహనాల రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. లోతట్టు ప్రాంతమైన కిష్టారం చెరుకుపల్లి రోడ్డు మార్గం వరద తీవ్రతకు కొట్టుకుపోవడంతో రెండు గ్రామాల మధ్య రాకపోకలు స్తంభించాయి. కిష్టారం అంబేద్కర్ నగర్ కాలనీ లో పలు ఇల్లు జలమయమయ్యాయి.





## కాంగ్రెస్ హాయంలోనే పేదోడి సొంతింటి కల నెరవేరుతుంది



**నేలకొండపల్లి, ఆగస్టు 28 మహా :** కాంగ్రెస్ హాయంలోనే పేదోడి సొంతింటి కల నెరవేరుతుందని నేలకొండపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటి చైర్మన్ వెన్నపూసల సీతారాములు పేర్కొన్నారు. మండలం లోని మంగ్రాజుపల్లి లో 18 డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల ను లబ్ధిదారులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు... బీఆర్ఎస్ ప్రభుత్వం హాయంలో ఒక్క ఇంటిని కూడ ఇవ్వలేకపోయిందని అన్నారు. కాంగ్రెస్ 18 నెలల పాలన లోనే అనేక మంది కి ఇందిరమ్మ ఇళ్ల ను మంజూరు చేసిందని అన్నారు. అర్హత కలిగిన ప్రతీ ఒక్కరికి ఇంటిని మంజూరు చేస్తుందని అన్నారు. గుడిసె లేని గ్రామాలు గా ప్రభుత్వం తీర్చిదిద్దేందుకు చర్యలు -తీసుకుంటుందని అన్నారు. ఈ ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్సి సెల్ అధ్యక్షుడు బొడ్డు బొందయ్య, పాలేరు నియోజక వర్గ సేవాదళ్ కన్వీనర్ బచ్చలకూరి నాగరాజు, మండల నాయకులు మామిడి వెంకన్న, గ్రామ కాంగ్రెస్ నాయకులు నెల్లూరి అప్పారావు పాల్గొన్నారు.

## మున్నేరు పరివాహ ప్రాంతం పరిశీలించిన బీజేపీ జిల్లా అధ్యక్షులు





**ఖమ్మం, ఆగస్టు 28, మహా:** భారీ వర్షాల నేపథ్యంలో ఖమ్మం మున్నేరు పరివాహ ప్రాంతాన్ని గురువారం బీజేపీ జిల్లా అధ్యక్షులు నెల్లూరి కోటేశ్వరరావు ప్రత్యక్షంగా పరిశీలించారు. గత రెండు రోజులుగా ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాల ప్రభావంతో ఖమ్మం జిల్లాలో అనేక ప్రాంతాలు ముంపు ముప్పుకు గురవుతున్నాయి. ఈ నేపథ్యంలో వారు ముందుగా ప్రకాశ్‌నగర్ ప్రాంతంలోని మున్నేరు వంతెన వద్దకు చేరుకుని నీటి ప్రవాహాన్ని అంచనా వేశారు. అనంతరం కలవడి ప్రాంతంలోని ప్రవాహ పరిస్థితులను పరిశీలించి స్థానిక ప్రజలతో ముచ్చటించారు. ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని హెచ్చరించిన ఆయన, వరదల కారణంగా ఇబ్బందులు పడుతున్న కుటుంబాలకు తక్షణమే ప్రభుత్వం సహాయక చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. ఈ పరిశీలన కార్యక్రమంలో బీజేపీ నాయకులు అల్లిక అంజయ్య, నల్లగట్టు ప్రవీణ్‌కుమార్, సుదర్శన్ మిశ్రా, దార్ల శంకర్, వేముల వెంకట్, రమా తదితరులు పాల్గొన్నారు.

## ఓటర్లు జాబితా ప్రదర్శన

**టేకులపల్లి - మహా :** టేకులపల్లి మండలంలోని 36 గ్రామపంచాయతీలలో స్థానిక ఎన్నికలకు సంబంధించిన గ్రామపంచాయతీ ఓటర్ లిస్ట్ వార్డుల వారీగా ప్రదర్శించారు గ్రామపంచాయతీ కార్యాలయాలలో డ్రాఫ్ట్ పబ్లికేషన్ చేయడం పోలింగ్ స్టేషన్ లిస్టు పబ్లిష్ చేశారు ఓటర్ల జాబితా ప్రదర్శనలో అభ్యంతరాలుంటే రాతపూర్వకంగా తెలియజేయాలని అధికారులు గ్రామపంచాయతీ కార్యదర్శు లు తెలిపారు టేకులపల్లి ఎంపీడీవో మల్లీశ్వరి ఏపీఓ గణేష్ గాంధీ సిబ్బంది మండల పరిషత్ కార్యాలయంలో ఓటర్ల జాబితా ప్రదర్శించారు

FOLLOW: @ANNTELUGU
29-8-2025
WWW. EPAPER.MAHAADAILY.COM
భద్రాద్రి కొత్తగూడెం
మహా పత్రిక
ANN తెలుగు

## గోదావరి నది పరివాహక లోతట్టు ప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉండాలి



**భద్రాద్రి కొత్తగూడెం, (మహా):** ఎగువన కురుస్తున్న భారీ వర్షాల కారణంగా భద్రాచలం వద్ద గోదావరి నది నీటిమట్టం క్రమేపీ పెరుగుతూ ఉధృతంగా ప్రవహిస్తోందని, కావున గోదావరి నది పరివాహక లోతట్టు ప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉండాలని జిల్లా ఎస్పీ రోహిత్ రాజు తెలిపారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా జిల్లా పోలీస్ శాఖ ఇతర శాఖల సమన్వయంతో ముందస్తు చర్యలు చేపడుతుందని తెలియజేశారు.అత్యవసరమైతే తప్పు బయటికి రావద్దని సూచించారు.ఎగువన కురుస్తున్న భారీ వర్షాల కారణంగా జిల్లాలోని కొన్ని ప్రాంతాలలో వాగులు,వంకలు పొంగిపొర్లుతున్నాయని తెలిపారు. ఉధృతంగా ప్రవహిస్తున్న చెరువులు,వాగులు,వంకల వద్దకు వీడియోల కోసం,సెల్ఫీల కోసం వెళ్లి ప్రమాదాలకు గురి కావద్దని సూచించారు. వాహనదారులు ప్రయాణాలు చేసేటప్పుడు తగు జాగ్రత్తలు పాటించాలని తెలిపారు.ఎవరైనా విపత్కర పరిస్థితుల్లో ఉంటే వెంటనే డయల్ 100 కు ఫోన్ చేసి పోలీసు వారి సేవలను వినియోగించుకోవాలని తెలిపారు.

## నేడు జీళ్ళచెరువులో మంత్రి పర్యటన..



**కూసుమంచి, (మహా):** కూసుమంచి మండలంలోని జీళ్ళ చెరువు గ్రామంలో శుక్రవారం రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి పర్యటించనున్నారు. శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయం వెళ్ళే రోడ్డు రూ.2.60కోట్లు మంజూరు కాగా ఆ రోడ్డు నిర్మాణానికి మంత్రి శంఖుస్థాపన చేయనున్నారు. అలాగే గ్రామంలో ఈజీఎస్ పథకం నుంచి రూ.20లక్షలు అంతర్గత సీసీ రోడ్లు మంజూరు కాగా ఆ రోడ్లకు మంత్రి శంఖుస్థాపన చేయనున్నారు. అనంతరం ప్రాథమిక పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు పీఎస్ఆర్ ట్రస్ట్ నుంచి షూ, బెల్ట్, టై వితరణ చేయగా, వాటిని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి విద్యార్థులకు అందజేయనున్నారు. సి డి సి చైర్మన్ సూర్యనారాయణ రెడ్డి పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పాలనంటే సెటిల్‌మెంట్లు, రియల్ ఎస్టేట్, కమీషన్లు




**ఖమ్మం, మహా:** ఎన్నికల్లో అలవి కానీ హామీలు ఇచ్చి గద్దెనెక్కిన కాంగ్రెస్ పార్టీ, ఎన్నికలయ్యాక హామీలను తుంగలో తొక్కి రైతులు, కార్మికులు, ఉద్యోగులు అన్ని వర్గాల ప్రజలను మోసం చేస్తుందని రాజ్యసభ సభ్యుడు వద్దిరాజు రవిచంద్ర, బీఆర్ఎస్ పార్టీ ఖమ్మం జిల్లా అధ్యక్షుడు తాతా మధుసూదనరావు అన్నారు.గురువారం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పార్టీ కార్యాలయంలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షుడు రేగా కాంతారావు అధ్యక్షతన ఏర్పాటు చేసిన మాజీ జడ్పీటీసీ, ఎంపీపీ, మండల అధ్యక్షులు, ముఖ్య నాయకుల సమావేశంలో వారు పాల్గొని మాట్లాడారు.పదేళ్ల కాలంలో మాజీ సీఎం కేసీఆర్ రైతులకు కన్నీళ్లు రాకుండా కాపాడుకున్నారని, అన్నీ వర్గాల ప్రజలు మెచ్చే విధంగా పరిపాలన చేసి కష్టాలను రూపుమాపారన్నారు.ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వ పాలన అంటేనే ఒకరేమో సెటిల్‌మెంట్లు, మరొకరు రియల్ ఎస్టేట్, ఇంకొకరు కమీషన్లతో దండుకుంటూ పాలనను గాలికొదిలేశారని ధ్వజమెత్తారు.బీజేపీ, కాంగ్రెస్‌కు చెరో 8 మంది ఎంపీలను గెలిపిస్తే వారు ఏ ఒక్క రోజు కూడా రైతుల కష్టాలు, ప్రజల సమస్యలను పట్టించుకోకుండా కేంద్రం అడుగులకు మడుగులు ఒత్తుతున్నట్లు తెలిపారు. ఏ ఒక్క ఎంపీ కూడా తెలంగాణ ప్రజల కష్టాల గురించి ఒక్కనాడు కూడా నోరు మెదపలేదన్నారు.

# తుమ్మల వాగు వరద ఉధృతిని పరిశీలించిన వైరా ఎమ్మెల్యే



**జూలూరుపాడు, ఆగస్టు 28, (మహా):** ఎడతెరిపి లేని వర్షాల కారణంగా ఉధృతంగా పొంగి పొరలుతున్న తుమ్మల వాగు వరద ఉధృతిని వైరా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్ స్థానిక అధికారులతో కలసి గురువారం పరిశీలించారు. వర్షాల కారణంగా మండల వ్యాప్తంగా నెలకొన్న పరిస్థితుల గురించి స్థానిక అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మండల వ్యాప్తంగా ఐదు ఆరు ప్రాంతాలలో లో లెవెల్ వంతెనల వలన భారీ వర్షాల కారణంగా వరద రహదారుల పై నుండి ఉధృతంగా ప్రవహించడం వలన ప్రజా రవాణాకు తీవ్ర అంతరాయం ఏర్పడి, ప్రజలు నాన్న అవస్థలు పడుతున్నారని తెలిపారు. ఈ ప్రాంతాలలో హై లెవెల్ వంతెనలకు ప్రతిపాదనలు పెట్టి ప్రభుత్వ పెద్దలతో మాట్లాడి వంతెనల నిర్మాణానికి కృషి చేస్తానని తెలిపారు. వరద ప్రభావిత ప్రాంతాలలో నష్టపోయిన పంటల వివరాలను సేకరించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో తహసిల్దార్ శ్రీనివాస్, ఎంపీడీవో రవి, ఎస్సై రవి, కార్యదర్శి హారిక, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు మంగీలా నాయక్, లచ్చు నాయక్, లేళ్ళ గోపాలరెడ్డి, గోసు రామారావు, రామకృష్ణ, పుప్పాల నరసింహారావు, హరి తదితరులు పాల్గొన్నారు.

## టిఆర్ఎస్ పాలనలోనే గ్రామాలలో అభివృద్ధిఎంపీ వద్దిరాజు రవిచంద్ర, ఎమ్మెల్సీ తాత మధుసూదన్

**కారేపల్లి, మహా:** బీఆర్ఎస్ పాలనలోనే గ్రామాలలో అభివృద్ధి జరిగిందని రాజ్యసభ సభ్యుడు వద్దిరాజు రవిచంద్ర,బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు, ఎమ్మెల్సీ తాత మధుసూదన్ లు అన్నారు. ఖమ్మం జిల్లా సింగరేణి(కారేపల్లి)మండల పరిధిలోని కారేపల్లి క్రాస్ రోడ్ (రామలింగాపురం)లో గురువారం వారు పర్యటించారు.ఈసందర్భంగా గ్రామస్తులు సైడు కాలువలు లేకపోవడం వల్ల వర్షాలు కురిసినప్పుడు గ్రామంలో ఇబ్బందులు తలెత్తుతున్నాయని ఎంపీ,ఎమ్మెల్సీ దృష్టికి తీసుకెళ్లారు.దీంతో స్పందించిన ఎంపీ వద్దిరాజు రవిచంద్ర సైడ్ డ్రైనేజ్ నిర్మించేందుకు అంచనావేసి తనకు పంపితే ఎంపీ నిధుల నుండి మంజూరు చేసేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. గ్రామంలో సిసి రోడ్ల నిర్మాణాలకు నిధులు మంజూరు చేసిన ఎమ్మెల్సీ తాత మధుకు గ్రామస్తులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఎంపీ,ఎమ్మెల్సీలు మాట్లాడుతూ పదేళ్ల బిఆర్ఎస్ సుపరిపాలనలో తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ నేతృత్వంలో గ్రామాలలో అనేక అభివృద్ధి పనులను చేపట్టడం జరిగిందన్నారు.కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి దాదాపు రెండేళ్లు గడుస్తున్న గ్రామాలలో ఎటువంటి అభివృద్ధి పనులను చేపట్టలేదని విమర్శించారు.కనీసం స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించకపోవడంతో గ్రామాలలో పరిపాలన సౌలభ్యం అస్తవ్యస్తంగా మారిందన్నారు.అభివృద్ధిలో వెనుకబడిన తెలంగాణను బీఆర్ఎస్ ప్రభుత్వం అభివృద్ధి చేసి దేశానికే ఆదర్శంగా నిలిపిందన్నారు.కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత తెలంగాణ రాష్ట్రం అభివృద్ధిలో వెనుకబడిందన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పిటిసి,ఎంపీపీ, ఆత్మ కమిటీ చైర్మన్ ముత్యాల సత్యనారాయణ,బీఆర్ఎస్ వైరా నియోజకవర్గ నాయకుడు లకావత్ గిరిబాబు,కారేపల్లి క్రాస్ రోడ్ గ్రామస్తులు సురభి నరసింహారావు, కాంసాని వెంకన్న,షేక్ సైదులు,షేక్ మీరా సాహెబ్,అనుముల నరసయ్య, రంజాన్,బిఆర్ఎస్ యూత్ నాయకులు షేక్ ఖాజావలి,సురభి సాగర్,షేక్ పెద్ద పాష,చిన్న పాషా, ఆటో వర్కర్స్ యూనియన్ నాయకులు బట్టు శ్రీను,రేఖ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.



## బిరూ 59లక్షలతో కస్తూరిబా గాంధీ బాలికల పనులు ప్రారంభం



**కామేపల్లి,ఆగస్టు- 28 -మహా:** గ్రామాల్లో ప్రజల సమస్యల పరిష్కారం కోసం అధికారులు బాధ్యతతో పనిచేయాలని ఇల్లెందు నియోజకవర్గ ఎమ్మెల్యే కోరం కనకయ్య, తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ కమిషన్ డైరెక్టర్ రాంరెడ్డి గోపాల్ రెడ్డి అన్నారు,మండల పరిధిలోని పాత లింగాల గ్రామంలో కస్తూరిబా గాంధీ బాలికల పాఠశాల అదనపు గదులు నిర్మాణం కొరకు రెనోవేషన్ ద్వారా ఎస్ఎస్ నిధుల నుండి రూ 59 లక్షలతో జరగనున్న పనులను గురువారం ప్రారంభించారు. సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలో కస్తూరిబాపాటి చాలా అభివృద్ధి లక్ష్యంగా ముందుకు సాగుతుందని సూచించారు, బాలికలపై ప్రత్యేక దృష్టి సాధించి విద్యా మేధావులుగా తయారు చేయడమే ధ్యేయంగా రేవంత్ రెడ్డి ముందుకు సాగుతున్నారని కోరారు, కస్తూరిబా గురుకుల పాఠశాలలో నాణ్యతమైన విద్య అందిస్తున్నారు అందుకు అనుగుణంగా గ్రామీణ ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని సూచించారు, పండితాపురం గ్రామంలో మంజూరైన 39 ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పత్రాలను పంపిణీ చేశారు. గ్రామాలలో ప్రతి పేదవాడికి ఇందిర ఇండ్ల నిర్మించు విధంగా ప్రభుత్వం ముందుకు సాగుతుందని సూచించారు, రాబో యే రోజులలో ప్రతి గ్రామంలో ఇల్లు లేని నిరుపేద పదం లేకుండా చేస్తామని కోరారు కామేపల్లి రైతు వేదిక నందు. గ్రామాల్లో పనిచేసే పంచాయతీ కార్యదర్శులు జరిగే అభివృద్ధి పనులకు కీలకంగా మారాలని, ప్రజలతో సమన్వయంగా ఉండి పనిచేయాలి అన్నారు. ప్రతి శాఖ అధికారులు పంచాయతీ కార్యదర్శులు సమన్వయంతో పనిచేసి ప్రజా సమస్యలను పరిష్కరించే దిశగా పరిచేయాలని పేర్కొన్నారు, అన్ని శాఖలు లోపానికి ఏమైనా ఉంటే సరిదిద్దుకోవాలని సూచించారు, వర్షాల కారణంగా ఇబ్బంది పడుతున్న గ్రామాల్లో సమస్యలను గుర్తించి వాటి పరిష్కారాల కోసం కృషి చేయాలని తెలిపారు. గ్రామాల్లో ప్రజలకు త్రాగునీరు, పారిశుద్ధ్య, వైద్య విద్యుత్ వంటి సమస్యలు లేకుండా చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో డిసిసిబి డైరెక్టర్ మేకల మల్లిబాబు యాదవ్, కామేపల్లి సొసైటీ అధ్యక్షులు పుచ్చకాయల వీరభద్రం, కొండాయిగూడెం సొసైటీ అధ్యక్షులు ధనియాకుల హనుమంతరావు, ఇల్లందు వ్యవసాయ మార్కెట్ కమిటీ అధ్యక్షులు రాంబాబు, తహసిల్దార్ సుధాకర్, ఎంపీడీవో రవీందర్, జి సి డి ఓ తులసి, పాఠశాల ప్రత్యేక అధికారి స్వాతి తదితరులు పాల్గొన్నారు.

మహా పత్రిక
ANN తెలుగు

# ఖమ్మంలో రికార్డు వర్షం

- కొత్తగూడెం వరద ముంపు!
- సత్తుపల్లి లో 18 సెంటీమీటర్ల వర్షపాతం
- భద్రాచలం వద్ద గోదావరి ఉధృతి
- సింగరేణి గనుల్లో నిలిచిన ఉత్పత్తి
- అనేక గ్రామాలకు రాకపోకల బంద్
- జిల్లావ్యాప్తంగా ప్రజలకు తీవ్ర ఇబ్బందులు



**ఖమ్మం, మహా:** ఉమ్మడి ఖమ్మం–కొత్తగూడెం జిల్లాలు ప్రస్తుతం ప్రకృతి విపత్తుతో అల్లకల్లోలమవుతున్నాయి. ఆకాశం ఎడతెరిపి లేకుండా కురిపించిన వాన కారణంగా చెరువులు, వాగులు పొంగిపొర్లి రోడ్లు మునిగిపోయాయి. వర్ష జలాలతో ప్రాజెక్టులు నిండిపోవడంతో గేట్లు ఎత్తివేయక తప్పని పరిస్థితి ఏర్పడింది. గోదావరి ఉధృతి భద్రాచలంలో పెరుగుతుండడంతో ప్రజల్లో భయం పెరిగింది. ఇదే సమయంలో సింగరేణి బొగ్గు గనుల్లో పనులు స్తంభించడంతో కార్మికుల జీవనాధారం తాత్కాలికంగా ఆగిపోయింది. పంటలు నీటమునిగిపోవడంతో రైతులు తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అధికార యంత్రాంగం సహాయక చర్యల్లో నిమగ్నమవుతున్నా, జిల్లావాసులు వర్ష బీభత్సం దెబ్బకు దిక్కుతోచని స్థితిలో ఉన్నారు.

### ఖమ్మంలో వర్షపు రికార్డు సత్తుపల్లి అగ్రస్థానం...

ఖమ్మం జిల్లావ్యాప్తంగా 1,887.6 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదైంది. ఇది ఇప్పటివరకు ఎప్పుడూ రాని రికార్డు. జిల్లాలో సగటు వర్షపాతం 89.9 మిల్లీమీటర్లుగా నమోదై సాధారణానికి మించి ఉందని అధికారులు తెలిపారు. ఈ వర్షంలో సత్తుపల్లి 175.2 మిల్లీమీటర్లతో అగ్రస్థానం దక్కించుకోగా, ఖమ్మం రూరల్ 126.8 మిల్లీమీటర్లు, చింతకాని 124.6 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదైంది. కుసుమాంచి మాత్రం కేవలం 24.2 మిల్లీమీటర్లతో అత్యల్ప వర్షపాతం నమోదుచేసి బాటమ్‌లో నిలిచింది.

### తాలిపేరు ప్రాజెక్టు ఉధృతి వరద నీటి విడుదల

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చర్ల మండలంలోని తాలిపేరు ప్రాజెక్టులో భారీ వర్షాల కారణంగా నీరు వేగంగా చేరింది. దీంతో అధికారులు 24 గేట్లు ఎత్తివేసి వరద నీటిని దిగువకు వదిలారు. ఈ ప్రాజెక్టులో ప్రస్తుత నీటిమట్టం 70.68 మీటర్ల వద్ద ఉండగా, ఇన్‌ఫ్లో 41,648 క్యూసెక్కులు చేరింది. గేట్లు తెరవడంతో 45,150 క్యూసెక్కుల నీరు విడుదల అవుతోంది. వరద నీటి ఉధృతి కారణంగా పరిసర గ్రామాల ప్రజల్లో ఆందోళన నెలకొంది.

### సింగరేణి గనుల్లో వరదనీరు నిలిచిన ఉత్పత్తి...

కొత్తగూడెం జిల్లా కోయగూడెం గనుల్లో దాదాపు 15 వేల టన్నుల బొగ్గు ఉత్పత్తి నిలిచిపోయింది. అదనంగా 45 వేల క్యూబిక్ మీటర్ల మట్టి వెలికితీత పనులు ఆగిపోయాయి. భారీ వర్షంతో గనుల్లోకి దాదాపు ఆరు కోట్ల గ్యాలన్ల నీరు చేరింది. ఈ వరద నీటిని తొలగించేందుకు ఆరు భారీ మోటార్ల సాయంతో పంపింగ్ చేస్తున్నారు. మరోవైపు ఖమ్మం జిల్లా సత్తుపల్లి సింగరేణి గనుల్లో పరిస్థితి మరింత దారుణంగా మారింది. జేవీఆర్ కిష్టారం ప్రాంతాల్లో రెండు ఓపెన్ కాస్ట్ గనుల్లో కలిపి యాభై వేల టన్నుల బొగ్గు ఉత్పత్తి ఆగిపోగా, 2.6 లక్షల క్యూబిక్ మీటర్ల మట్టి తొలగింపు పనులు నిలిచిపోయాయి. దీనితో కార్మికుల జీవనాధారం దెబ్బతింది.సత్తుపల్లి సింగరేణి గనుల్లో బొగ్గు ఉత్పత్తి పూర్తిగా నిలిచిపోయింది. జేవీఆర్ ఓపెన్ కాస్ట్‌లో 98 యం యం కిష్టారం ఓపెన్ కాస్ట్‌లో 160 యం ఎం వర్షపాతం నమోదైంది. భారీగా వరదనీరు గనుల్లోకి చేరడంతో జేవీఆర్, కిష్టారం ఓసీలలో దాదాపు 50,000 టన్నుల బొగ్గు ఉత్పత్తికి అంతరాయం ఏర్పడింది. అంతేకాకుండా, 2,60,000 క్యూబిక్ మీటర్ల మట్టి తొలగింపు పనులు కూడా నిలిచిపోయాయి. ఈ వర్షాల కారణంగా సింగరేణికి భారీ నష్టం వాటిల్లింది.
ఇల్లందు మండలంలోని సింగరేణి ఏరియా కోయగూడెం ఉపరితల గనిలో వర్షం బీభత్సం సృష్టించింది. ఎడతెరిపి లేకుండా కురిసిన భారీ వర్షాలతో గనిలోకి విపరీతంగా వరదనీరు చేరింది. దీంతో గనిలో బొగ్గు ఉత్పత్తి పూర్తిగా నిలిచిపోయింది. ఇల్లందులో ప్రతి రోజూసుమారు 15 వేల టన్నుల బొగ్గు ఉత్పత్తి, 45 వేల క్యూబిక్ మీటర్ల మట్టి వెలికితీత పనులు పూర్తిగా ఆగిపోయాయి. గనిలో చేరిన నీటి కారణంగా ఉత్పత్తి పనులు పూర్తిగా స్థంభించిపోయాయి. గనిలో చేరిన నీటిని బయటికి పంపే చర్యలు చేపట్టారు అధికారులు. ఇప్పటికే గనిచేరిన 6వందల గ్యాలన్ల వరద నీటిని 6 భారీ మోటార్ల సహాయంతో గనిలోంచి బయటికి పంపించారు.




## గోదావరి ఉధృతి - భద్రాచలంలో ఉత్కంఠ

భద్రాచలంలో గోదావరి నీటిమట్టం వేగంగా పెరుగుతోంది. మధ్యాహ్నం రెండు గంటల సమయానికి నది 38.3 అడుగుల వద్ద ప్రవహించింది. ప్రస్తుతం దిగువకు 7,32,176 క్యూసెక్కుల నీరు విడుదల చేస్తున్నారు. గోదావరి ఉపనదులు ఇంద్రావతి, ప్రాణహిత కూడా ఉప్పొంగి ప్రవహిస్తుండటంతో గోదావరి గంటగంటకు పెరుగుతు 35.90 అడుగులకు పెరిగింది. ఎగువనున్న రామగుండంలో గోదావరి మొదటి ప్రమాద హెచ్చరిక 73.32 అడుగులకు చేరి ప్రవహిస్తుంది. అలాగే సమ్మక్క సాగర్ బేరేజ్ కు 5,20,630 క్యూసెక్కుల వరద నీరు వచ్చి చేరడంతో బేరేజ్ 59 గేట్లు ఎత్తి 5,20,383 క్యూసెక్కుల నీటిని దిగువకు విడుదల చేస్తున్నారు. చర్ల మండలంలోని తాలిపేరు ప్రాజెక్టుకు 37,594 క్యూసెక్కుల వరద నీరు వచ్చి చేరడంతో 24 గేట్లు ఎత్తి 40,400 క్యూసెక్కుల నీటిని దిగువనున్న గోదావరిలోకి వదులుతున్నారు. పాల్వంచ మండలంలోని కిన్నెరసాని ప్రాజెక్టుకు 5 వేల క్యూసెక్కుల వరద నీరు వచ్చి చేరడంతో ఒక గేట్ ఎత్తి 5 వేల క్యూసెక్కుల నీటిని దిగువనున్న కిన్నెరసాని నదిలోకి వదులుతున్నారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, దమ్మపేట మండలం నాగుపల్లి గ్రామంలో అత్యధికంగా 84 ఎంఎం వర్షపాతం నమోదు అయ్యింది. ఎగువ నుంచి భారీగా వరద నీరు తరలి వస్తుండటంతో గురువారం సాయంత్రానికి భద్రాచలం వద్ద మొదటి ప్రమాద హెచ్చరిక జారీ చేసే అవకాశం ఉంది. నీటిమట్టం 43 అడుగులు చేరితే మొదటి ప్రమాద హెచ్చరిక ఇవ్వనున్నట్లు అధికారులు ప్రకటించారు. గోదావరి ఉధృతి కారణంగా తీరప్రాంత గ్రామాల ప్రజల్లో భయాందోళనలు పెరిగిపోతున్నాయి.

## జాతీయ రహదారిపై నిలిచిన రాకపోకలు...

సత్తుపల్లి మండలంలోని జాతీయ రహదారి 365బి బి పై రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడింది. కిష్టారం వై జంక్షన్ వద్ద కిష్టారం చెరువు పొంగి రహదారిపైకి నీరు ప్రవహించడంతో వాహనాల రాకపోకలు నిలిచిపోయాయి. దీనిపై సమాచారం అందుకున్న సత్తుపల్లి సీఐ తుమ్మలపల్లి శ్రీహరి వరద ప్రవాహాన్ని పరిశీలించి నీటిని మళ్లించే ప్రయత్నాలు చేపట్టారు. ఇదే కాకుండా కిష్టారం నుంచి చెరుకుపల్లి, యాతాలకుంట గ్రామాల మధ్య ఉన్న రహదారులు కూడా వరదనీటితో మునిగిపోవడంతో రాకపోకలు నిలిచిపోయాయి.



## అన్నారుగూడెంలో ఇళ్లల్లోకి చేరిన వరద నీటిని పరిశీలించిన తహశీల్దార్ సురేష్ కుమార్



**తల్లాడ, ఆగస్టు, మహా :** తల్లాడ మండలంలోని అన్నారుగూడెం గ్రామంలో రాత్రి నుంచి కురిసిన వర్షానికి ఎస్సీ కాలనీలోని పలు ఇళ్లకు వరద నీరు చేరుకుంది. ఈ విషయం తెలుసుకున్న తల్లాడ తహశీల్దార్ సురేష్ బాబు గురువారం గ్రామంలో పలు ఇళ్లను సందర్శించారు. ఈ సందర్భంగా స్థానికలతో కొద్దిసేపు మాట్లాడి వారి వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఇల్లులోకి నీరు వచ్చిన స్థానికులను పునరావాస కేంద్రాలకు తరలించారు. అనంతరం గ్రామ కాంగ్రెస్ నాయకులు తుమ్మలపల్లి రమేష్ అధికారులకు పలు విషయాలను వారి దృష్టికి తీసుకెళ్లారు. డ్రైనేజీ వ్యవస్థ లేకపోవడం వల్ల ఇళ్లల్లోకి నీరు వస్తున్నాయని, ఆయన దృష్టికి తేవడంతో ఈ విషయాన్ని ఉన్నతాధికారులకు తెలియజేస్తామని అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ భాస్కర్, సెక్రెటరీ వెంకటేశ్వరరావు, కాంగ్రెస్ పార్టీ నాయకులు తుమ్మలపల్లి రమేష్, తదితరులు ఉన్నారు.

## ముందస్తు చర్యలు చేపట్టిన మండల అధికారులు



**తల్లాడ,మహా:** మండల పరిధిలోని గొల్లగూడెం తల్లాడ మధ్యలో ఉన్న జూబంద వాగు వరద ఉధృతంగా ప్రవహిస్తుండగా గ్రామ కార్యదర్శి ముందస్తు చర్యలు చేపట్టడం జరిగినది, దీనిలో భాగంగా తల్లాడ ఎమ్మార్వో,, ఎంపీడీవో, ఎస్సై వెంకటకృష్ణ చర్యలు చేపడుతున్నారు.

## అదనపు ఆదాయం ఉపాధి అవకాశాలు పెంచేలా మోడల్ డెమో ఫాం



**భద్రాద్రి కొత్తగూడెం, ఆగస్ట్ 28 (మహా):** జిల్లా లో ప్రజలకు అదనపు ఆదాయం మరియు ఉపాధి అవకాశాలు పెంచేలా మోడల్ డెమో ఫామ్ ను రూపొందించాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ అధికారులను ఆదేశించారు. గురువారం బూర్గం పహాడ్ మండలం మొరంపల్లి బంజర గ్రామపంచాయతీ పరిధిలోని కెనాల్ పక్కన ఉన్న నీటిపారుదల శాఖ భూమిలో నూతనంగా ఏర్పాటు చేయు మోడల్ డెమో ఫామ్ స్థలాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మోడల్ డెమో ఫామ్ ను ఏ విధంగా అభివృద్ధి చేయాలి అనే దానిపై అధికారులకు దిశా నిర్దేశం చేశారు. ఈ డెమో ఫామ్ లో కూరగాయల సాగు, మట్టితో ఇటుకల తయారీ యూనిట్, వెదురు మరియు వాక్కాయ కంచె, క్వాయిల్ యూనిట్ షెడ్ మరియు సోలార్ డ్రైవర్ ఏర్పాటు చేయడంతో పాటు మునగ చెట్లు పెంచే విధంగా ప్రణాళికలు చేపట్టాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ బి ఎన్ ప్రసాద్, ఆర్ ఐ నరసింహారావు, ఎస్సారెల్పి ఏఈ సందీప్, ఎంపీ ఓ బాలయ్య, ఏపీఓ విజయలక్ష్మి, ఏపీఎం హేమంతిని, పంచాయతీ సెక్రెటరీ భవాని, మండల అగ్రికల్చర్ ఆఫీసర్ నాగార్జున తదితరులు పాల్గొన్నారు.

## సమాజహితుడు జడల వెంకటేశ్వర్లు

కారేపల్లి, మహా : సమాజహితుడు తెలంగాణ ఉద్యమనేత అమరజీవి జడల వెంకటేశ్వర్లు అని వివిధ పార్టీల నాయకులు కొనియాడారు. గురువారం మలిదశ ప్రత్యేక తెలంగాణ ఉద్యమ నేత జడల వెంకటేశ్వర్లు సంస్మరణ సభ కారేపల్లిలో జిన్నింగ్ మిల్‌లో జరిగింది. ఈసందర్బంగా జరిగిన సభలో టీజేఎస్ రాష్ట్ర నాయకులు గోపగాని శంకర్‌రావు, అఖిలభారత యాదవ మహాసభ ఖమ్మం జిల్లా అధ్యక్షులు చిలకల వెంకటనర్సయ్య యాదవ్ లు అన్నారు. కమ్యూనిజం భావంను బలంగా నమ్మే అమరజీవి జడల వెంకటేశ్వర్లు, తెలంగాణ ఉద్యమంలో ధైర్యంగా ముందుండి పోరాడారన్నారు. కారేపల్లిలో అన్ని వర్గాలను కదిలించి ఉద్యమాన్ని ఉవ్వెత్తున ఎగిసేలా చేశారని కొనియాడారు. ప్రత్యేక తెలంగాణ సాధించిన తర్వాత కూడా ప్రజా సేవకు అంకితమైన మహా నేత జడల అని అన్నారు. ఆయన లేని లోటు కుటుంబానికే కాక ఈప్రాంత ప్రజలందరికి తీరనిదన్నారు. ఈకార్యక్రమంలో కారేపల్లి, కామేపల్లి సోసైటీ చైర్మన్లు దుగ్గినేని శ్రీనివాసరావు, పుచ్చకాయల వీరభద్రం, న్యాయవాది నర్సింగ్ శ్రీనివసరావు, తదితరులు పాల్గొన్నారు.